క్లుప్తంగా

చందుపట్లలో దంపతులపై దాడి

నకిరేకల్ : నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని పోలింగ్ బూతులో సోమవారం ఓటు వేసి కారులో వెళ్తున్న దంపతులపై స్థానిక యువకులు దాడి చేశారు. నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన కోల్లు వీరేశం కుటుంబం కట్టంగూరు మండలంలో వ్యాపార రీత్యా ఉంటోంది. సోమవారం లోక్ సభ ఎన్నికలు కావడంతో తన సొంత ఊరైన చందుపట్లకు భార్యతో కలిసి ఓటు వేసేందుకు కారులో వచ్చాడు. ఓటు వేసి తిరిగి కారులో వెళ్తుండగా గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు దారికి అడ్డంగా ఉన్నారు. సదరు వీరేశం కారు హారన్ కొట్టినా దారి ఇవ్వక పోగా కారులో ఉన్న వారిని బూతులు తిడుతూ దాడి చేసి గాయపరిచారు. గాయపడిన వీరేశం నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దాడి చేసిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

సీబీఎస్సీ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత


సి. విజయ


అద్వైత్

రామగిరి(నల్లగొండ): సీబీఎస్సీ ఇంటర్, టెన్త్ ఫలితాల్లో నల్ల గొండ కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. సోమవారం విడుదలైన ఇంటర్ సెకండ్ ఇయర్, టెన్త్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసులు తెలిపారు. ఇంటర్‌లో కె.సిద్ధి గణేష్ 88శాతం, వై. వినయ్ 84శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించట్లు చెప్పారు. అదే విధంగా టెన్త్ ఫలితాల్లో సి.విజయ 97.4శాతం, అద్వైత్ 95.8శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

'లిటిల్ ఫ్లవర్' విద్యార్థుల ప్రతిభ


విద్యార్థిని సాయి శ్రీహితను అభినందిస్తున్న లిటిల్‌ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ శాంత మేరి

నల్లగొండ : సీబీఎస్ఈ పదోతరగతి ఫలితాల్లో లిటిల్ ఫ్లవర్ ఇన్నోవేటివ్ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో మొత్తం 69 విద్యార్థులు పరీక్ష రాయగా 69 అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ శాంతా మేరీ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ శ్వేత తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం.సాయి శ్రీహిత 500 మార్కులకు 486 మార్కులు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. సాయిశ్రీహితతో పాటు ఉత్తీర్ణులైన విద్యార్థుల తో పాటు వారి తల్లిదండ్రులను సోమవారం ప్రిన్సిపాల్ అభినందించారు.

శాలిగౌరారం మండలంలో..


శాలిగౌరారం : బాలిశెట్టిగూడెం పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు

శాలిగౌరారం: మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా మొత్తం 40,410 మంది ఓటర్లు ఉండగా 29581 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండలంలో 73.20 శాతం ఓటింగ్ నమోదైందంది. మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో 112వ పోలింగ్ కేంద్రంలో వీవీప్యాట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో సుమారు గంటసేపు ఓటింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. అధికారులు వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంతో ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగింది. మండలకేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే మందుల సామేల్ పరిశీలించారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి స్వగ్రామం శాలిగౌరారంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు.

బారులుదీరి.. ఓటెత్తారు!


నల్లగొండ : విశ్వదీప్ స్కూల్‌లో ఓట్లు వేయడానికి బారులుదీరిన ఓటర్లు


నల్లగొండ మున్సిపాలిటీ పరిధి కేశరాజుపల్లిలో ఓటరు స్లిప్పు, గుర్తింపు కార్డు చూపుతున్న మహిళలు

ప్రశాంతంగా లోక్‌సభ ఎన్నికల పోలింగ్

- కట్టంగూర్, చిట్యాల, మర్రిగూడ మండలాల్లో మొరాయించిన ఈవీఎంలు
- ఇబ్బందులు ఎదుర్కొన్న ఓటర్లు
- ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్న అధికారులు


చిట్యాల : పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు


నకిరేకల్ : వృద్ధురాలిని వీల్ చైర్‌లో తీసుకువస్తున్న సహాయక సిబ్బంది


కేతేపల్లి: ఓటు వేసేందుకు బారులుదీరిన మహిళలు

నల్లగొండ: నల్లగొండ నియోజక వర్గంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. నియోజక వర్గంలోని నల్లగొండ మున్సిపాలిటీతో పాటు నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాల పరిధిలో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో సాగింది. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. ఈసారి గంట పాటు పోలింగ్‌కు సమయం పెంచడంతో ఆరు గంటల వరకు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఓటర్లుబారులు దీరారు. రాత్రి 8గంటల వరకు కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కొనసాగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఉదయం 9 గంటల వరకు 10.06 శాతం, 9 నుంచి 11 గంటల వరకు 29.34 శాతం పోలింగ్ నమోదు కాగా 11 నుంచి 1 గంట వరకు 47.41 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3 గంటల వరకు 61.54 శాతం పోలింగ్ కాగా, సాయంత్రం 5 గంటలకు 72.34 శాతం పోలింగ్ నమోదైంది.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

నల్లగొండలోని నల్లగొండ పబ్లిక్ స్కూల్‌లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సతీమణి సబిత, కూతురు శ్రీనిధి, అల్లుడు ప్రణవ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రిశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ చైతన్యలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు వంగాల అనిల్‌రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు. మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి ఎన్జీ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేయగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తన సతీమణితో కలిసి బోయవాడ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మర్రిగూడలోని 12వ బూత్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, సతీమణి గుమ్మల జానకి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన పోలింగ్ సందర్భంగా చెన్నకేశవ పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం సందర్శించి అక్కడే ఓటు వేశారు. సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల పోలింగ్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. మిగతా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వసతులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంట్రోల్ రూమ్‌లో కూర్చుని కలెక్టర్ పోలింగ్ తీరును పర్యవేక్షించారు.

ముగిసిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

మర్రిగూడ : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మండల వ్యాప్తంగా సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మర్రిగూడ మండల వ్యాప్తంగా 30,289 మంది ఓటర్లు ఉండగా పురుషులు 12,458, స్త్రీలు 12,206 మొత్తం 24,664 మంది 34 పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోగా 81.43 శాతం పోలింగ్ నమోదైంది. రాంరెడ్డిపల్లిలో 255 పోలింగ్ బూత్, తమ్మడపల్లిలోని 236 పోలింగ్ బూత్‌లో దాదాపు గంట వరకు ఈవీఎం మిషన్లు మొరాయించడంతో ఓటర్లు క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. తహసీల్దార్ బక్క శ్రీనివాసులు సెక్టోరియల్ అధికారితో కలిసి పనిచేయని ఈవీఎంల స్థానంలో మరో ఈవీఎంలను ఉపయోగంలోకి తెచ్చారు. మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు పానుగోటి మాధవరావు ఆదర్శ పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. మండలంలో ఖుదాబాక్షపల్లి, మర్రిగూడ గ్రామాల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ రాములునాయక్ సందర్శించారు.

నల్లగొండ రూరల్: పార్లమెంట్ ఎన్నికలు సోమవారం మండలంలో అన్ని పోలింగ్ బూత్‌లలో ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నానికి ఊపందుకుంది. సాయంత్రం 5 గంటల్లోపే అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య గుండ్లపల్లి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నాంపల్లి : మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా 35,566మంది ఓటర్లకు 28,973మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 81.46శాతం పోలింగ్ నమోదైంది. అడిషనల్ ఏఎస్పీ రాములునాయక్ నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు బూత్‌లను పరిశీలించారు. ఎస్‌ఐ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌ను సందర్శించారు.

చిట్యాల: చిట్యాల మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం79.23 శాతం పోలింగ్ నమోదయ్యింది. చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో మహిళల కోసం ప్రత్యేకం పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. మండలంలోని సుంకేనేపల్లి గ్రామంలో అత్యధికంగా 87 శాతం పోలింగ్ నమోదయ్యింది. కాగా వనిపాకల గ్రామంలో పోలింగ్ కేంద్రం సమీపంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ నాయకులపై దాడి చేసి గాయపరిచారు.

పోలింగ్‌లో అవీ..ఇవీ..

మండలంలోని పలు గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించాయి. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని 90వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మోరాయించటంతో నలభై నిమిషాల పాటు పోలింగ్‌కు అంతరాయం కలిగింది. గుండ్రాంపల్లి గ్రామంలోని 62వ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరయించటంతో గంటకు పైగా ఆలస్యమైంది. నేరడలోని ఓ పోలీంగ్ కేంద్రంలో ఈవీఎంకు విద్యుత్ సరఫరా సరిగా లేకపోవటంతో కాసేపు ఓటింగ్ నిలిచిపోయింది. సిబ్బంది విద్యుత్ సరఫరాను పునరుద్దరించారు.

ఓటేసిన ప్రముఖులు

లోక్‌సభ ఎన్నికల్లో చిట్యాల మండలంలో సోమవారం పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. చిట్యాల పట్టణంలోని పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ, సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ఓటు వేశారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఎల్ఎఫ్ అభ్యర్థి నూనె వెంకటస్వామి ఓటు వేశారు. ఉరుమడ్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి గుత్తా మోహన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు.

ఇరుకు పోలింగ్ బూతుల్లో ఓటర్ల ఇక్కట్లు

చండూరు : చండూరు మున్సిపల్ పరిధిలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో 207, 210 బూతులను ఏర్పాటు చేశారు. ఈ రెండు బూతులు కలిపి 2,800 మంది ఓటర్లు ఉన్నారు. ఒకే ద్వారం గుండా ఓట్లు వేసేందుకు లోపలికి వెళ్లాల్సి రావడం... అందులోనూ ఇరుకు గదులు ఉండడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓ దశలో గుంపులు..గుంపులుగా పెద్ద సంఖ్యలో ఓటర్లు బారులుదీరడంతో పోలీసులు సైతం అదుపు చేయడంలో ఇబ్బంది పడ్డారు. ఈ బూతుల్లో ఇదే పరిస్థితి ప్రతి ఎన్నికల్లోనూ నెలకొంటున్నప్పటికీ అధికారులు గముందస్తు చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి నుంచి ఒక పోలింగ్ బూతును మరో చోట ఏర్పాటు చేయాలని ఓటర్లు కోరుతున్నారు.


చండూరు మార్కెట్ కార్యాలయం 207, 210 బూతుల్లో కిక్కిరిసిన ఓటర్లు

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : మండలంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా 77.43 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఉమేష్ తెలిపారు. మండలంలో 43,139 ఓట్లకు గాను 33,401 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని 58 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులుదీరారు. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నార్కట్‌పల్లి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.

ఓటేసిన ప్రముఖులు

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి బి.వెల్లంలలో, జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి నక్కలపల్లిలో, మాజీ ఎమ్మెల్యే లింగయ్య కొత్తగూడెంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టి మల్లికార్జున్‌రెడ్డి చెర్వుగట్టులో ఓటు హక్కు వినియోగించుకున్నారు.


నార్కట్‌పల్లి : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్

కేతేపల్లి మండలంలో..

కేతేపల్లి : మండలంలోని 16 గ్రామాల్లో సోమవారం నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంతగా ముగిసింది. ఆయా గ్రామాలలో నిర్వహించిన ఎన్నికలో 74.81 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం మందకొడిగా ప్రాంరంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ఊపందుకుంది. మండల వ్యాప్తంగా 30,788 మంది ఓటర్లకుగాను 23,032 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. కేతేపల్లిలో ఎమ్మెల్యే వేముల వీరేశం పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.


ఓటేసి సిరా గుర్తు చూపుతున్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి దంపతులు


చిట్యాల: ఉరుమడ్లలో మాజీ మంత్రి గుత్తా మోహన్‌రెడ్డి


మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు


జాజుల శ్రీనివాస్‌గౌడ్ దంపతులు


రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి దంపతులు


నల్లగొండ: తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్న యువతులు


నల్లగొండ : ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు నూకల నర్సింహారెడ్డి దంపతులు


ఓటు హక్కు వినియోగించుకున్న మల్లేష్‌గౌడ్ కుటుంబ సభ్యులు


సిరా గుర్తు చూపుతున్న యువతి


ఓటు హక్కు వినియోగించుకున్న కనగల్ ఎంపీపీ కరీం పాషా తదితరులు


బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చాడ కిషన్ రెడ్డి తదితరులు

నకిరేకల్‌లో ప్రశాంతంగా..

నకిరేకల్ : లోక్ సభ ఎన్నికలు సోమవారం నకిరేకల్ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిశాయి. నకిరేకల్, కేతేపల్లి, నార్కట్‌పల్లి, రామన్నపేట, కట్టంగూర్, చిట్యాల మండలాలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు బారులుదీరారు. నియోజకవర్గ వ్యాప్తంగా 311 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఉదయం 9గంటలకు 10.86 శాతం పోలింగ్ నమోదైంది. 11గంటలకు 29.34శాతం, మధ్యాహ్నం 1గంటకు 47.41 శాతం, సాయంత్రం 4గంటలకు 61.54, 5గంటలకు 72.34 శాతం నమోదైంది. సాయంత్రం 6గంటలకు మొత్తం 77.08 శాతం నమోదైంది. నియోజకవర్గంలో మొత్తం 2,53,785 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,25451, మహిళలు 1,28330 మంది కాగా ట్రాన్స్‌జెండర్స్ నలుగురు ఉన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా 1,95,620మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 9.8810మహిళలు 96808మంది, ఇద్దరు ట్రాన్స్‌జెండర్స్ ఉన్నారు.

ఓటేసిన పలువురు

నకిరేకల్‌లోని వాసవీనగరల్ బూత్‌లో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, జెడ్పీ హైస్కూల్‌లో శాసన మండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, టీపీసీసీ నేత దైద రవీందర్, తాటికల్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్, పాలెంలో గోట్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ కుటుంబ సమేతంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఓటు వేశారు. నకిరేకల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వేర్వేరుగా పోలింగ్ సరళిని పరిశీలించారు.


1వ వార్డులో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి


నకిరేకల్ : ఓటు వేసి సిరా గుర్తు చూపుతున్న డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్


నకిరేకల్ : ఓటు వేయించేందుకు వృద్ధురాలిని తీసుకువస్తున్న సహాయకులు

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ కట్టంగూర్ మండలంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. కట్టంగూర్ మండలంలోని 22 గ్రామ పంచాయితీల్లో 43 పోలీంగ్ కేంద్రాల్లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పోలింగ్ నిర్వహించారు. మండలంలో 78.17 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ తెలిపారు. మండలంలో మొత్తం 37207 మంది ఓటర్లకు గాను పురుషులు 14874, మహిళలు 14212 మొత్తం 29086 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కట్టంగూర్‌లో మొరాయించిన ఈవీఎం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గల 193 బూత్‌లో ఈవీఎం మిషన్ మధ్యాహ్న సమయంలో మొరాయించింది. విషయం తెలుసుకున్న అధికారులు వెంటనే మొరాయించిన ఈవీఎం మిషన్‌ను సీజ్ చేసి నూతన ఈవీఎంను ఏర్పాటు చేశారు. దీంతో ఓటర్లు అర్ధగంటకు పైగా ఓటు వేసేందుకు వేచి చూడాల్సి వచ్చింది.

తిప్పర్తిలో..

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 37 కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఏఎస్పీ రాములునాయక్ తిప్పర్తి మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్‌లోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.


కట్టంగూర్: ఈవీఎం మెరాయించడంతో ఓటు వేసేందుకు వేచి చూస్తున్న ఓటర్లు


తిప్పర్తి : రాజుపేటలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు

మునుగోడులో..


మునుగోడు : కొరటికల్‌లో పోలింగ్ కేంద్రంలో బారులుదీరిన ఓటర్లు


మునుగోడు : ఓటింగ్ సరళిని తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: మండల వ్యాప్తంగా సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం ఓటర్లు 37,343 మంది ఉండగా అందులో 31,635 మంది తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. అందులో స్త్రీలు 18662 లు, పురుషులు 18651 మంది తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. 84.71 శాతం పోలింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులుదీరారు. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 91.46 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో 84.71 శాతం మాత్రమే నమోదైయింది.

పోలింగ్ సరళిని పరిశీలించిన నాయకులు

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సరళిని సామవారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

ఓటేసిన పలువురు

మునుగోడు మండలానికి చెందిన పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును ఆయా గ్రామాల్లో వినియోగించుకున్నారు. అందులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ జాజుల శ్రీనివాస్ గౌడ్ కోతులారంలో ఓటు వేశారు. మునుగోడుకు చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. ఆయనతో పాటు జెడ్పీటీసీ స్వరూపరాణి మునుగోడులో వినియోగించుకోగా, డీసీసీబీ డైరక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కల్వకుంట్లలో ఓటు వేశారు.

మునుగోడు నియోజకవర్గంలో..

చండూరు : మునుగోడు నియోజకవర్గంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజవర్గంలో మొత్తం ఓటర్లు 2,57,557 ఉండగా 2,15,579 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. చౌటుప్పల్ మండలంలో 85.72, అత్యల్పంగా మర్రిగూడ 81.43 శాతం పోలింగ్ నమోదైంది

గట్టుపల్ మండలంలో..

గట్టుప్పల్ మండలంలో 82.38శాతం పోలింగ్ నమోదయింది. మొత్తం ఓటర్లు 15,507 ఉండగా పోలైన ఓట్లు 12,775 ఇందులో 6561, మహిళలు 62,14 మంది ఉన్నారు. అత్యధికంగా నామాపురంలో 90 శాతం, కమ్మ గూడెంలో 74 శాతం పోలింగ్ నమోదైంది. అదే విధంగా చండూరు మండలంలో 35,099 మంది ఓటర్లు ఉండగా 28,769 మంది ఓట్లు వేశారు. ఇందులో పురుషులు 14,474, మహిళలు 14,294 ఉన్నారు.


చండూరు మార్కెట్ యార్డులో బారులుదీరిన ఓటర్లు


మర్రిగూడ : రాంరెడ్డిపల్లిలో ఈవీఎం మొరాయించడంతో క్యూలో నిల్చున్న ఓటర్లు


మునుగోడు : ఓటు వేసేందుకు క్యూకట్టిన మహిళలు


నాంపల్లి : పోలింగ్ కేంద్రం వద్ద బారులు దీరిన మహిళా ఓటర్లు